
వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 128
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
ఫిబ్రవరి 10, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




2లో..

# ఏసీబీకి చిక్కిన ఏఈ రమేష్


- రూ.10వేలు తీసుకుంటుండగా అరెస్ట్
- పంచాయతీ రాజ్ శాఖలో టెన్షన్



# బర్డ్ ఫ్లూ పై భద్రం

- ఇతర రాష్ట్రాల్లో వ్యాప్తిపై ఆందోళన
- కలెక్టర్ లను అప్రమత్తం చేసిన ప్రభుత్వం
- బయో-సెక్యూరిటీ చర్యలపై అవగాహన
- తెలంగాణలోకి వ్యాప్తి చెందకుండా అధికారులతో చర్చ

వివిధ రాష్ట్రాల్లో విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న బర్ ఫ్లూపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కోళ్లను రక్షించేందుకు సెక్యూరిటీ చర్యలు పటిష్టం చేయాలని భారత ప్రభుత్వం రాష్ట్రాలను అభ్యర్థించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టింది. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అటవీ, పోలీస్, ఆరోగ్య, పశువైద్య జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేస్తూ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభ్యసాచి ఘోష్ మెమో నెంబర్ 493/AH-II(1)/2025-3 ను జారీ చేశారు. బయో-సెక్యూరిటీ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనారోగ్యంతో ఉన్న కోళ్ల రవాణా, మృతి చెందిన కోళ్లను ఇష్టానుసారం పారవేయడాన్ని నిరోధించాలన్నారు. అసాధారణ మరణాలు సంభవిస్తే వాటిని పశువైద్య, పశుసంవర్ధక శాఖలోని సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. అప్రమత్తతతోనే బర్డ్ ఫ్లూ నుంచి మన కోళ్లను రక్షించుకోవచ్చన్నారు. -వరంగల్ వాయిస్ ప్రతినిధి



TOP PRIORITY
IMMEDIATE

GOVERNMENT OF TELANGANA
ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT & FISHERIES (AH) DEPARTMENT

Memo.No.493/AH-II(1)/2025-3. Dated:08.02.2025

Sub:- Animal Husbandry Department – Highly Pathogenic Avian Influenza (HPAI) – Preparedness of the District to prevent ingress of Avian Influenza - Reg.

Ref:- From Animal Husbandry Commissioner, DO No. K11053/2/2021-LH, Department of Animal Husbandry and Dairying, Ministry of FAHD, Government of India New Delhi Dt.07.02.2025.

>><<

The attention of all District Collectors in the State is invited to the reference cited and inform that a highly pathogenic Avian Influenza (HPAI) is reported in other States of Country and Government of India has requested the States to strengthen the Bio-security Measures for preventing the spread of HPAI and protecting the poultry population.

2. The District Collectors are therefore requested to enhance awareness among the poultry farmers and stake holders and the public about the HPAI prevention and critical role of the bio-security measures and prevent transportation of sick birds, proper disposal of dead birds. They should be informed to bring any unusual deaths of poultry to the notice of staff in Veterinary and Animal Husbandry Department. District level meeting may be convened with Forest Department, Police Department, Health Department and Veterinary and Animal Husbandry Department to discuss the measures to be adopted to prevent the spread of the disease from other States into Telangana under intimation to Government.

SABYASACHI GHOSH
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
All the District Collectors in the State
Copy to:
1. The Director(FAC), Veterinary & Animal Husbandry, Telangana, Hyderabad
2. OSD to C.S. for information
SF/SC

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER



# సేవకు ప్రతిరూపం పద్మశాలీలు

8లో..

- పరపతి సంఘాలతో సరికొత్త బంధుత్వం
- కళాకారులను సన్మానించిన శ్రీ భక్త మార్కండేయ సేవా సంఘం
- అట్టహాసంగా మొదటి వార్షికోత్సవ వేడుకలు
- ముఖ్యఅతిథిగా హాజరైన గడ్డం కేశమూర్తి, వేముల నాగరాజు



2లో..

# ఎన్నికల వేళ ఎర్రబెల్లికి గట్టి షాక్

- సీనియర్ నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి పార్టీకి రాజీనామా
- తన అనుచరులతో కాంగ్రెస్ లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



# వారి ప్రతిభ అసామాన్యం

8లో..

- దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి జె.జయంతి
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు




# వారి ప్రతిభ అసామాన్యం

- దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి జె.జయంతి
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దివ్యాంగుల్లో అసామాన్య ప్రతిభ ఉందని, వారిలోని కళలు గుర్తించి సమాజానికి తెలిసేవిధంగా ప్రోత్సాహం అందించడం అభినందనీయమని జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి జె.జయంతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ భవన్ హాల్ లో ఉభయ తెలుగు రాష్ట్రాల దివ్యాంగుల సాంస్కృతిక ఉత్సవం – 2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జయంతి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. దివ్యాంగులు అన్ని రంగాలలో ముందంజలో ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వారి కళలు సమాజానికి తెలిసేవిధంగా ప్రోత్సాహం అందిస్తున్న విద్య ఫౌండేషన్ సభ్యులను అమె అభినందించారు. అతిథులుగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బన్న అయిలయ్య మాట్లాడుతూ, దివ్యాంగులలో అద్భుతమైన కళలు దాగి ఉన్నాయని, వాటిని వెలికి తీసేవిధంగా ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు పొట్లపల్లి శ్రీనివాసరావు, ఈవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల కళలు అపూర్వంగా ఉన్నాయని వారికి భవిష్యత్తులో మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు బిల్ల మహేందర్ మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపడం, వారి కళలను సమాజానికి పరిచయ చేయడం, వారు సకలాంగులతో సమానంగా అన్ని రంగాలలో రాణించగలరనే భావనను కల్పించే ఆశయంతో మా ఫౌండేషన్ ద్వారా ఈ సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విచ్చేసిన యాభై మంది దివ్యాంగ కళాకారులు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు అందరిచేత శభాష్ అనిపించాయి. వారికి ఫౌండేషన్ సభ్యులు సత్కారం చేశారు. అంతే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన దివ్యాంగ క్రీడాకారులను ఈ సందర్భంగా సన్మానించారు. కార్తీక రాజు ఆహ్వానం పలికిన ఈ కార్యక్రమంలో గురిజాల తిరుపతి రెడ్డి, కె.మాధవి రెడ్డి, అనితారెడ్డి, రోటరీ క్లబ్ నేతలు ఎస్.ప్రభాకర్, ప్రవీణ్ రావు, దేవా సంఘం నేతలు హబీబ్ మియా, లక్ష్మయ్య తదితరులు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మల్లికాంబ మనోవికాస కేంద్రం నుంచి రాంలీల, కళ్యాణ్, బన్ను మనోవికాస కేంద్రం నుంచి కిరణ్మయ్, టీటీడీ బధిరుల పాఠశాల నుంచి శరత్కళ, ఒయాసిస్ ఆశ్రమం నుంచి ప్రకాశ్, స్పందన ఆశ్రమం నుంచి సుచరిత పాల్గొన్నారు. ఫౌండేషన్ సభ్యులు కలకోట్ల నరేందర్, కొక్కుల కృష్ణయ్య, శ్రీనివాస్, రవి కుమార్, మల్లికార్జున్, బిల్ల సరిత, గట్టు రాధిక, గజ్జెల స్వరూపరాణి, వైద్యం వాణిరాణి, అనితారాణి, రాజిరెడ్డి, ఉషారాణి, కరుణశ్రీతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, కళాభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## హెలికాప్టర్ ద్వారా భూసర్వే

- పరిశీలించిన కలెక్టర్ సత్య శారద
- కేంద్ర ప్రభుత్వ ల్యాండ్స్ రికార్డ్స ఆధ్వర్యంలో నిర్వహణ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** హెలికాప్టర్ ద్వారా నిర్వహిస్తున్న డిజటల్ ఏరియల్ భూ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఖాజీపేటలోని సెయింట్ గ్యాబ్రియల్ మైదానంలో సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి సర్వే నిర్వహణ తీరును సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స ద్వారా 'నక్ష' పథకంలో ప్రణాళికలు లేని పట్టణాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతున్నదన్నారు. వరంగల్ జిల్లాకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటి పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి ఏరియల్ ఫోటోగ్రఫీ టెక్నాలజీ (2–డి)ను వినియోగిస్తూ సర్వే కొనసాగిస్తారన్నారు. దీనివల్ల పట్టణ (అర్బన్) ప్రాంతాలలో ఉన్న నిర్మాణాలను, చెరువులు, కాల్వలు, రోడ్లు, హై టెన్షన్ విద్యుత్ వైర్లు నమోదు (క్యాప్చర్) చేసి అక్షాంశాలు, రేఖాంశాలను నమోదు జరుగుతుందన్నారు. దీని వల్ల భూమికి సంబంధించిన నిజమైన యజమానులు ఎవరో గుర్తించడం సులభమవుతుందన్నారు. టైటిల్ యజమానులు (హక్కుదారులు) ప్రాపర్టీ టాక్స కలెక్షన్ తీరును గుర్తించవచ్చున్నారు. మున్సిపాలిటీల్లో ప్రాథమిక సమాచార సేకరణ లక్ష్యం (థీమ్)గా కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్స్ రికార్డ్స నుంచి ఈ సర్వే కొనసాగుతుందన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ మొత్తం ఏరియా 41 కి.మీ ఉందని మంగళవారంలోగా సర్వే పూర్తి చేస్తారన్నారు. వారం రోజుల తర్వాత వీటికి సంబంధించిన చిత్రాలను అందజేస్తారన్నారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాచరణ సిద్ధం చేసి అమలుచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఏఈ రమేష్

**వరంగల్ వాయిస్, క్రైం :** సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న పంచాయతీ రాజ్ శాఖ ఏఈ రమేష్ ను సోమవారం ఏసీబీ అధికారులు రెడ్ హాండెండ్ గా పట్టుకున్నారు. సంగెం మండలం పరిధిలోని కుంటపల్లిలో ఇంటి నిర్మాణ అనుమతి కోసం రూ.80వేలు డిమాండ్ చేయగా సదరు గృహ యజమాని ఏసీబీని ఆశ్రయించారు. దీంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ కార్యాలయంలో రూ.10వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి ఏఈ రమేష్ తో అసిస్టెంట్ సారయ్యను కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరిని ఏసీబీ కోర్టులో హాజరు పర్చిన తర్వాత స్థానిక పోలీసులకు అప్పగించారు. ఏఈపై ఏసీబీ దాడుల నేపథ్యంలో పంచాయతీ రాజ్ శాఖ సిబ్బంది ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. ఎప్పుడేమి జరుగుతుందోనన్న ఆందోళన నెలకొంది.

## బీజేపీకి ఎమ్మెల్సీ ఓటు అడిగే హక్కే లేదు



**వరంగల్ వాయిస్, కరీంనరగ్ :** మెదక్–కరీంనగర్–ఆదిలాబాద్–నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో సోమవారం మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో జీవన్ రెడ్డిని గెలిస్తే పట్టభద్రుల గొంతుకగా నిలిచారని గుర్తు చేశారు. ప్రస్తుతం తమ అభ్యర్థి నరేందర్ రెడ్డి కూడా అదే మాదిరిగా పని చేస్తారని భరోసానిచ్చారు. నరేందర్ రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని హామీనిచ్చారు.

## ఎన్నికల వేళ ఎర్రబెల్లికి గట్టి షాక్

- సీనియర్ నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి పార్టీకి రాజీనామా
- తన అనుచరులతో కాంగ్రెస్ లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** స్థానిక సంస్థల ఎన్నికల వేళ అటు బీఆర్ఎస్ పార్టీకి, ఇటు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గట్టి దెబ్బే తగిలింది. ఎర్రబెల్లి దయాకర్ రావు అనుచరుడు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి పార్టీకి రాజీనామా చేసి, తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీభవన్‌లో మాజీ పార్లమెంట్ సభ్యులు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హజారుద్దీన్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో జరిగింది. బిల్లా సుధీర్ రెడ్డి, రైతు కో–ఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం అవినీతికి మారుపేరుగా నిలిచిందన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారని, నమ్మిన నాయకులను వెనుక నుంచి దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే యశస్విని, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. పార్టీలో అందరితో కలిసి పార్టీ కోసం కష్టపడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హజారుద్దీన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్, వంటి నాయకుల చేరికతో పార్టీ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. అందుకే ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. కొత్త, పాత అని తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీని అభివృద్ధి పథంలో తీసుకపోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో విజయఢంకా మోగించాలని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అవినీతి, అక్రమాలకు బీఆర్ఎస్ కేంద్రంగా మారిందని ఆరోపించారు. ప్రజలు బీఆర్ఎస్ ను విస్మరించినా దయాకర్ రావు తీరు మరట్లేదన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, ముద్రబోయినా వెంకన్న, రాయపర్తి మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి



**వరంగల్ వాయిస్, కేయూ :** సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయి పోటీల్లో రాణించి తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాన్ని ఇనుమడింపజేయాలని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచందర్ కోరారు. వరంగల్ నగర శివారులోని బొల్లికుంటలో గల వాగ్దేవి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ క్రీడా మైదానంలో హనుమకొండ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల ముగింపు కార్యక్రమం ఆదివారం రాత్రి జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పి.సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కె.రామచందర్ పాల్గొని మాట్లాడారు. క్రీడాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ క్రీడాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సాఫ్ట్ బాల్ క్రీడాభివృద్ధి కోసం తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఉమ్మడి వరంగల్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ తరపున ఇచ్చిన వినతి పత్రాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు, అంతకుముందు తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పి.సాంబశివరావు, ఆల్ ఇండియా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ శోభన్ బాబు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా కేంద్రంలో త్వరలోనే జాతీయస్థాయి పోటీలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ తాబేటి రాజేందర్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ పోటీల్లో హైదరాబాదు జట్టు విజేతగా నిలిచిందని తెలిపారు. రెండవ, మూడవ స్థానంలో మెదక్, రంగారెడ్డి జట్లు నిలిచాయని తెలిపారు. అనంతరం విజేతలకు ట్రోఫీలను, ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బ్యాట్స్ మెన్ ఫీల్డర్ విభాగాలకు ప్రత్యేక బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కేయూ రిజిస్టార్ ప్రొఫెసర్ కె రామచందర్ ను , డాక్టర్ పి.సాంబశివరావును, శోభన్ బాబును శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ నవీన్, ఉపాధ్యక్షులు అభిషేక్ గౌడ్, ఇండియన్ కోచ్ కృష్ణ, కేఎంసీ సూపరిండెంట్ ప్రమోద్ కుమార్, వరంగల్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ పూజారి అశోక్ బాబు, భూపాలపల్లి సెక్రటరీ అభినవ్ వినయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు, సీనియర్ క్రీడాకారులు రాజేశ్వర్, నాగరాజు, సుమలత, వినయ్, మధు, సృజన, రవి, శశాంక్, ప్రశాంత్, భగత్, లక్ష్మీపతి, నరేష్, అర్జున్, సుష్మ, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ



**వరంగల్ వాయిస్, పరకాల :** రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీల నిర్మాణంలో భాగంగా సోమవారం పరకాల మండల కేంద్రంలోని వేలంపల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కమిటీని ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రకటించడం జరిగింది. అధ్యక్షుడిగా పెండల మహేందర్ మాదిగను, అధికార ప్రతినిధిగా మచ్చ సురేష్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా బరిగల కృష్ణ, ఏకు సుమంత్ మాదిగలు, ప్రధాన కార్యదర్శిగా డీలర్ సురేష్ మాదిగ, కార్యదర్శిగా పెండల క్రాంతి మాదిగ, బరిగల సాయి మాదిగలు, ప్రచార కార్యదర్శిగా బరిగల ప్రశాంత్ మాదిగ, కోశాధికారిగా మచ్చ విష్ణువర్ధన్ మాదిగ, గౌరవ సలహాదారులుగా పెండల రవీందర్, పెండల జయపాల్, పెండల రమేష్, పెండల తిరుపతి మాదిగలు, కార్యవర్గ సభ్యులుగా వడ్ల నవీన్, పెండల దిలీప్, పెండల మహేందర్, చిలుక లింగయ్య, ఏకు రమేష్, బరిగల శ్రీనివాస్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చిలువేరు ప్రవీణ్ మాదిగ, కొయ్యడ కుమార్ మాదిగ, కొమ్ముల చిరంజీవి మాదిగ, చిలువేరు భాను మాదిగలు, వేలంపల్లి మాదిగ కుల పెద్దలు పాల్గొన్నారు.

## తప్పుల తడకగా కాంగ్రెస్ ప్రభుత్వ కులగణన

### టీఆర్పీఎస్ మీడియా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది పద్మశాలీలు ఉన్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీలు గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 2011లో జరిగిన సర్వేలు 12 లక్షల మంది పద్మశాలీలు ఉన్నారని చెబితే 2025లో జరిగిన కుల గణన 12 లక్షలు ఉన్నట్లు చెప్పడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ చేసిన కుల గణన తప్పుల తడకగా ఉందని మండిపడ్డారు. 14 సంవత్సరాల తర్వాత పద్మశాలీలు పెరగడం లేదని విచారకరణమన్నారు. పద్మశాలి ఆత్మగౌరవం దెబ్బతిన విధంగా కులగల ఉందన్నారు. ప్రభుత్వం రీ సర్వే చేయాలని ఆయన కోరారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు చట్టం తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలి కులస్తులను గుర్తించి వారికి అవకాశం కల్పించాలని కోరారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలి సత్తా చాటేందుకు భారీ బహిరంగ సభ ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన వివరించారు.

# సేవాలాల్ జయంతి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల కరపత్రాలను సోమవారం సేవాలాల్ సేనరాష్ట్ర కో కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్ ఆవిష్కరించారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని, రూ.10 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. శనిగాపురం సేవాలాల్ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ నందులాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కో కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్ హాజరై మాట్లాడారు. సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న జిల్లాలోని 18 మండలాల్లో సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు, భోగ్ భండారో కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దానికి సంబంధించిన కరపత్రాలను నేడు ఆవిష్కరించడం జరిగిందన్నారు. బంజారా ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మెప్పించి జయంతికి ప్రభుత్వ సెలవు దినం వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాలోత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ రాంబాబు నాయక్, మహిళా సేన జిల్లా అధ్యక్షురాలు భూక్యా స్రవంతి మోహన్ నాయక్, జిల్లా కార్యదర్శి బానోత్ నరేందర్ నాయక్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి బోడ సుమన్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ బానోత్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన యువిజ్ఞ



**వరంగల్ వాయిస్, కాజీపేట :** హనుమకొండ జిల్లా కాజీపేట ఫాతిమా నగర్ లోని మాన్ ఫోర్ట్ స్కూల్ (సీబీఎస్) లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎడ్ల యువిజ్ఞ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ గోపు విన్సెంట్ రెడ్డి తెలిపారు. ఆ పాఠశాలలో సోమవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్-14 సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన యువిజ్ఞను అభినందిస్తున్నట్లు ప్రకటించారు. ఈనెల 13 నుంచి 16 వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో ఈ జాతీయ స్థాయి పోటీలను నిర్వహించనున్నారని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన యువిజ్ఞను ఆ పాఠశాల ప్రిన్సిపల్ తో పాటు తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పి.సాంబశివరావు, హనుమకొండ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ తాబేటి రాజేందర్, కోశాధికారి వి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి, ఆ పాఠశాల పీఈటి అంథోని, తల్లిదండ్రులు ఎడ్ల రమేష్-సుమలత, సోదరుడు ఎడ్ల వినీల్ రాజ్ అభినందించారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా వర్ధన్నపేట శాఖ ఆధ్వర్యంలో జనవరి 28, 29, 30న వర్ధన్నపేటలో నిర్వహించిన క్రీడోత్సవాలకు ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుంట హర్షవర్ధన్ పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. క్రీడోత్సవాల విజేతలకు కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడాకారులందరికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్, స్పోర్ట్స్ కన్వీనర్ బెల్లం కార్తీక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, నగర కార్యదర్శి సన్నీ, కార్యకర్తలు జశ్వంత్, శివమణి, సిద్దు, అలాగే విద్యార్థులు, పీఈటీలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భీమారం జడ్పీఎస్ఎస్ స్కూల్ లో 2000-2021 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థులు సమ్మేళం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హెచ్ఎం సువర్చల హాజరై మాట్లాడుతూ 25 సంవత్సరాలు గడిచిపోయిన మీరు మా ఉపాధ్యాయులను గుర్తుపెట్టుకున్నందుకు మాకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.కమల జ్యోతి, సుధాకర్, సదానందం, రాజేశ్వర్, జైపాల్ రెడ్డి, మహేందర్, విద్యార్థులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శైలజ, శివ, పావని, భాగ్య, ఏ.సరిత, విజయ్, శ్రీకాంత్, క్రాంతి, కర్ణాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓసీటీలో మెగా వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఓసీటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ వైద్యులచే ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ కన్సల్టెంట్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్, డాక్టర్ గిరీష్ లోయ జనరల్ ఫిజిషియన్, డాక్టర్ అమతుల్ హఫ్పా గైనకాలజిస్ట్ లు పాల్గొని పలువురు కాలనీ వాసులకు గెండె, స్త్రీల సమస్యలు, జనరల్ ఫిజిషియన్ పరీక్షలు నిర్వహించారు. అలాగే, బీసీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు ఉచితంగా చేశారు. అనంతరం ఈ మెగా వైద్యశిబిరానికి సహకరించిన ఓసీటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు మెడికవర్ యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కోడేపాక రమేష్ తండ్రి మొగిలి ఇటీవల మరణించగా, గ్రామానికి చెందిన వాయుపుత్ర ఆటో యూనియన్ తరపున రూ.12,600ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు రాచమల్ల నరేష్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కుటుంబాల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి ఎల్లప్పుడూ వాయుపుత్ర ఆటో యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు అల్లం వజ్రం, సభ్యులు సర్వేశం, అనిల్, తిరుపతి, నాగరాజు, యాకూబ్, కోడేపాక రాజు, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓ విమలకు సన్మానం



**వరంగల్ వాయిస్, దామెర :** మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన గజ్జెల విమల ఎంపీడీఓగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంజపెల్లి నరేష్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పంచాయతీ కార్యదర్శులు ఫోరం రాష్ట్ర ఈసీ మెంబర్ అర్షం శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రటరీ శివ శంకర్, ఉపాధ్యక్షులు మనోహర్, డివిజన్ అధ్యక్షులు వేణు మాధవ్, కార్యదర్శులు సందీప్, సిరివెన్నెల, రజిత, కవిత, పద్మ, సుకన్య, రామ్మూర్తి, మనిదీప్, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గోమాతలకు దానా బస్తాల వితరణ



**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుల్ల గోశాల గోమాతలకు వరంగల్ కు చెందిన నేరేడు కోమ్మ నర్సింగరావు, శైలజ దంపతులు, వివాహ వార్షికోత్సవం సందర్భంగా గణపురం మండల కేంద్రానికి చెందిన ప్రసాద్ హోటల్ నిర్వాహకులు రెబ్బ ప్రసాద్ నాగమణి దంపతులు, థౌసండ్ క్వార్టర్స్ కు చెందిన సింగరేణి ఉద్యోగి కుందేళ్ల జ్యోతి, చిన్నయ్య దంపతులు దాన బస్తాలను అందజేశారు. సోమవారం రుద్రాభిషేకం అనంతరం దాన బస్తాలను అందజేసిన దంపతులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఆలయానికి దాన బస్తాలు అందజేసిన దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# సేవా సంకల్పం గొప్పది

### ◆ జస్టిస్ ఎల్ నరసింహా రెడ్డి

**వరంగల్ వాయిస్, జనగామ :** సమాజంలోని అవసరార్థులకు సేవ చేయాలని సంకల్పం ఉండడం చాలా గొప్ప విషయమని జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి అన్నారు ఫిబ్రవరి 9 ఆదివారం రాత్రి జనగామలో జరిగిన లయన్స్ చందుపట్ల రీజియన్ మీట్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. లయన్ చందుపట్ల రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వేడుకలో జస్టిస్ నరసింహారెడ్డి మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా అవసరార్థులకు ప్రత్యేకించి అంధత్వ నివారణకు చేస్తున్న నిస్వార్థ సేవ అభినందనీయమన్నారు. ఈ సంస్థలో చేరి పనిచేయడం గొప్ప అదృష్టమని ఆయన అన్నారు. తనను పరిచయం చేసిన ప్రొఫెసర్ వి. గోపాల్ రెడ్డి లాంటి ప్రముఖులు ఈ సంస్థలో ఉండడం సంస్థ ప్రతిష్టకు వన్నె చేకూరుస్తుందనడంలో సందేహం లేదన్నారు. రీజియన్ మీట్ పేరుతో జనగామ సదర్శించడం తనకు ఆనందం కలిగిందని ఇందుకు రవీందర్ రెడ్డి దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రచురించిన సావనీర్ ను జస్టిస్ నరసింహారెడ్డి ఆవిష్కరించారు. సభాధ్యక్షుడు రీజియన్ చైర్మన్ లయన్ చందుపట్ల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తన రీజియన్ లో ఉన్న 12 క్లబ్ ల సారథులు పోటాపోటీగా పనిచేస్తున్నారని అందరికీ ఈ సందర్భంగాఅభినందనలు తెలిపారు. రీజియన్ చైర్మన్ ను పూర్వ జిల్లా గవర్నర్ రీజియన్ అడ్వైజర్ లయన్ డా. డి. లవకుమార్ రెడ్డి, ముఖ్య అతిథిని పూర్వ జిల్లా గవర్నర్ ప్రొఫెసర్ వంగాల గోపాల్ రెడ్డి, మల్టిపుల్, కౌన్సిల్ చైర్మన్ ను పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు సభకు పరిచయం చేశారు. అవార్డు గ్రహీతలను అభినందిస్తూ మల్టిపుల్



కౌన్సిల్ కార్యదర్శి లయన్ ఎన్.వెంకటేశ్వర రావు, వైస్ జిల్లా గవర్నర్లు డా.చంద్రశేఖర్ ఆర్య, నరహరి సుధాకర్ రెడ్డి, చందుపట్ల కీర్తి రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్ ల పక్షాన తమ్మెర లక్ష్మీ నరసింహ రావు, క్యాబినెట్ పక్షాన చీఫ్ కోఆర్డినేటర్ లయన్ డా. వి.శ్రీకాంత్, రీజియన్ చైర్మన్ల పక్షాన ఆర్.వెంకట్ రెడ్డి, వైస్ జిల్లా గవర్నర్ అభ్యర్థులు డా.అజిత్ కుమార్, పుట్ట హరికిషన్ రెడ్డి, ఆర్.రమణా రెడ్డి, పెద్ది వెంకటనారాయణ గౌడ్, టి.వెంకట్ రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గాట్ లీడర్స్ వి.శారద, కె. రాజమౌళి, అదనపు కార్యదర్శులు కుర్రేముల యాదగిరి, క్రిష్ణ జీవన్ బజాజ్, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, శ్రీరాం శ్రీనివాస్, రీజియన్ మీట్ బాధ్యులు డా. జె.బాలాజీ, పెద్ది రాజిరెడ్డి, బానోత్ రవి నాయక్, పప్పు వెంకట్ రెడ్డి, కన్న శ్రీనివాస్, హోస్ట్ క్లబ్ జనగామ సూర్య అధ్యక్షుడు నల్ల యాదగిరి, ఏళ్ల సతీష్, బెజ్జం రమేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా లయన్ పెండెం వేణుమాధవ్ రావు వ్యవహరించి సభను రంజింపచేశారు. కాగా, తొలుత పి.తేజస్వి పతాక వందనం చేయగా చివరన లయన్ భోగ రామదయాకర్ వందన సమర్పణ చేశారు.

## జాతీయ షూటింగ్ క్రీడల్లో ఏఎస్ఐ సువర్ణకు కాంస్య పతకం



**వరంగల్ వాయిస్, క్రైం :** జాతీయ స్థాయి షూటింగ్ క్రీడల్లో ఛాంపియన్ షిప్ పోటీల్లో మహిళా ఏఎస్ఐ సువర్ణ కాంస్య పతకాన్ని సాధించింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సుబేదారి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సువర్ణ గత డిసెంబర్ 15 నుంచి 31 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ లో నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జరిగిన 67వ జాతీయ షూటింగ్ క్రీడల ఛాంపియన్ షిప్ లో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొని 50 మీటర్లు ప్రోన్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించింది. ఈ పోటీల్లో అంతర్జాతీయ క్రీడాకారులతో పోటీపడిన సువర్ణ 600లకు 581 పాయింట్లు సాధించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా సోమవారం పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సువర్ణను వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, సుబేదారి సీఐ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ కేసులో 41 మందిపై కేసు

### ఇద్దరికి సామాజిక సేవ శిక్ష

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ట్రాఫిక్ ఏసీపీ టి.సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన(41) మంది వ్యక్తులను మేజిస్ట్రేట్ అబ్బోజు వేంకటేశం ఎదుట హాజరు పరిచారు. ఇందులో ఆర్1 అర్షం నవీన్, ఆర్2 ముద్దెపాక ధర్మయ్యలకు రెండు రోజుల సామాజిక సేవ శిక్ష వేయగా వరంగల్ తహశీల్దార్ వద్దకు పంపి, మిగతా (39) మంది వ్యక్తులకు రూ.46,800 జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన నలుగురి వ్యక్తులను కోర్టులో హాజరు పర్చగా వారికి రూ.2000 జరిమానాను విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కె.రామకృష్ణ తెలిపారు.

## భద్రకాళి చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### మంత్రిని కోరిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలో ఉన్న భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. వచ్చే వర్షాకాలం నాటికి చెరువు పూడిక తీత పనులను పూర్తి చేయాలని, బండ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులో ఉంచాలన్నారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమీక్షలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. భద్రకాళి బండ్ పనులను, చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలని వచ్చే వర్షాకాలం నాటికి నీరు నిల్వ ఉండేలా చూడాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు.ఉ త్తమ్ కుమార్ రెడ్డి సానుకూలత వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఇతర నీటిపారుదల అంశాలపై చర్చించారు.ఈ జూమ్ మీటింగ్లో జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖా చీఫ్ ఇంజినీర్ మురళీధర్, రెండు జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య, డా.సత్య శారద, నీటిపారుదల శాఖా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జంగా పుట్టినరోజు వేడుకలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జంగా అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. రాత్రి 12 గంటల నుండే జంగా అభిమానులు వరంగల్ –హన్మకొండ –కాజీపేట ట్రై సిటీ సెంటర్లలో పెద్ద ఎత్తున బర్త్ డే విశేష్ తెలియజేసే ఫ్లెక్సీలు, కటౌట్లు ప్రదర్శన తో జంగాతో ఉన్న అభిమానాన్ని పుట్టినరోజును సెలబ్రేషన్స్ చేసుకున్నారు. జంగా అభిమానుల కొలహాలం.. హడావిడి భారీ కేక్ లు కట్ చేసి.. బాణా సంచలు పేల్చి అభిమానం ప్రదర్శించారు. అర్ధరాత్రి నుంచే జంగా నివాసం టేకులగూడెం తోటలో అభిమానుల కొలాహాలం కనిపించింది. జంగా రాఘవ రెడ్డి–సుజాత రెడ్డి దంపతులు ఉదయం భద్రకాళిగుడికి వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు జేశారు. భద్రకాళి అమ్మవారి అశీస్సులు



తీసుకొని పేదలకు పండ్లు పంచారు. పలువురు రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు, పలువురు వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు రాఘవ రెడ్డికి ఫోన్ లో ఉదయమే జన్మదిన శుభాకాంక్షంలు తెలియజేశారు.

# ఓటర్ జాబితాలో గోల్ మాల్

- కాట్రపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో వేరే గ్రామస్తుల పేర్లు
- అక్రమంగా పేర్లు చేర్చడంపై చర్యలు తీసుకోండి
- ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కాట్రపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలోని ఓటర్ జాబితాలో చేర్చిన వేరే గ్రామస్తుల ముదిరాజు పేర్లను తొలగించాలని ఎంసీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మత్స్య శాఖ అధికారి వీరన్నను సోమవారం కలిసి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ కాట్రపల్లి ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు 1982 సంవత్సరంలో 48 మందితో రిజిస్ట్రేషన్ (M-333)చేసుకోవడం జరిగింది. అప్పటి నుంచి నేటి వరకు వారి ఆధీనంలోనే సొసైటీ ఆరోగ్యకరమైన వాతావరణంలో నడుస్తుంది. కానీ, మత్స్యశాఖ అధికారులు లోపాయికార ఒప్పందం చేసుకొని పక్క గ్రామ అయినటువంటి భవాని గడ్డ తండా, శివశంకర్ నగర్ ఆవాసంలో నివసిస్తున్న 30 మంది ముదిరాజ్ కుటుంబాలకు సభ్యత్వం ఇచ్చారు. సొసైటీ చట్టం ప్రకారం సహకార సంఘంలో ఉన్నటువంటి కార్యవర్గం ఆమోదం తెలుపకుండా లోపాయికార రూపంతో మత్స శాఖాధికారులు సభ్యత్వాలు ఇవ్వడంపై తక్షణమే చట్టరీత్య చర్యలు తీసుకొని ఆ ఓటర్ జాబితాలో ఉన్నటువంటి వేరే గ్రామ ప్రజల్ని తొలగించాలని డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం గ్రామ ఉపాధ్యక్షుడు గడ్డం ఉప్పలయ్య, కుల పెద్దమనిషి గడ్డం భద్రయ్య, ఎదురబోయినా యాకయ్య, సంఘ సభ్యులు దబ్బటి సూరయ్య, గడ్డం బాలకృష్ణ, చేలకపల్లి మల్లేష్, మొలకల సోములు, దబ్బటి వెంకన్న, దబ్బటి యాకయ్య, యటగాని శ్రీనివాస్, గడ్డం నర్సయ్య, యటగాని రాములు, ఎదురబోయిన చిన్న సూరయ్య, చేలకలపల్లి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా కులగణన

- స్థానిక ఎన్నికల్లో 42 శాతం సీట్లు బీసీలకే
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- శాయంపేటలో అవగాహన ర్యాలీ, సభ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అవగాహన ర్యాలీ, సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీగా చేరుకున్నారు. అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా జరిగిందన్నారు. కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న



కేటీఆర్ వ్యాఖ్యలను యావత్ బీసీ సమాజం అస్సలు క్షమించదని ఎమ్మెల్యే అన్నారు. పదేళ్ల క్రితం సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా సమాజానికి చెప్పలేని, ఇప్పుడు కేటీఆర్ కులగణన సర్వేను మళ్లీ చేయాలని మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన ఏడాది కాలంలోనే ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు వస్తుంటే చూసి భరించలేకే కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఎంతో శాస్త్రీయంగా ప్రభుత్వ సిబ్బందితో ఇంటింటికి తిప్పి పరిశీలించి మరీ వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస – బీజేపీ లోపాయికారి ఒప్పందాలను చేసుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంత మేరకు ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని నేతలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు గ్రామాలలో కలిసికట్టుగా పనిచేయాలని, వర్గాలుగా విడిపోయి గ్రామాలల్లో ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తే ఊరుకునేది లేదన్నారు.

# నిట్ లో పర్యావరణ స్థిరత్వం అంశంపై వర్క్‌షాప్



**వరంగల్ వాయిస్, నిట్ వరంగల్ :** "పర్యావరణ స్థిరత్వం"( ఎన్విరాన్మెంటల్ సస్టెనబిలిటీ – ఈ ఎస్ 2025) అంశంపై వర్క్‌షాప్ ఎన్ఐటీ వరంగల్‌లో మిషన్ లైఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి స్పాన్సర్‌తో అంబేద్కర్ లర్నింగ్ సెంటర్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి. రవి, ఐఏఎస్, సభ్య కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి హాజరయ్యారు. అదేవిధంగా ప్రఖ్యాత అతిథిగా డాక్టర్ వరంగల్ కలెక్టర్ ఎం.సత్య శారద దేవి ఐఏఎస్, వరంగల్ జిల్లా మేజిస్ట్రేట్, ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యధర్ సుబుధి పాల్గొన్నారు. వర్క్‌షాప్ కన్వీనర్లుగా ఉన్న ప్రొ. ఆనంద్ కిషోర్ కోలా, ప్రొ.పి.వెంకటేశ్వరరావు దీపప్రజ్వలన ద్వారా కార్యక్రమానికి శుభారంభం చేశారు. ప్రొ. ఆనంద్ కిషోర్ కోలా, వర్క్‌షాప్ కన్వీనర్, తన ప్రారంభ సందేశంలో వర్క్‌షాప్ లక్ష్యాలు, నేపథ్యాన్ని వివరించారు. అనంతరం ప్రొఫెసర్ బిద్యధర్ సుబుధి పాల్గొనే వారికి హృదయపూర్వక స్వాగతం తెలిపారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి పౌరుడి మీద ఉందని ఆయన పేర్కొంటూ, ఎన్ఐటీ వరంగల్‌లో చేపట్టిన పచ్చదన కార్యక్రమాల వివరాలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ ఎం.సత్య శారద దేవి, పర్యావరణ అనుకూల జీవనశైలిని ప్రోత్సహించడంలో ప్రభుత్వ చర్యలను వివరించారు. జి.రవి ఐఏఎస్, ఎన్ఐటీ వరంగల్ పూర్వ విద్యార్థి, ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి తీసుకుంటున్న చర్యల ప్రణాళికను వివరించారు. పచ్చదన కార్యక్రమాలను కాపాడటంలో సమష్టి బాధ్యత ఎంత ముఖ్యమో ఆయన వివరించారు.

# బీఆర్ఎస్ లోకి వలసల జోరు



**వరంగల్ వాయిస్ తొర్రూరు :** బీఆర్ఎస్ తోనే తెలంగాణ సుభిక్షమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, ఉద్యమ నాయకులు వేల్పుల వెంకన్న, ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి నర్రా జంపయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండీ పాషా, అబ్బనా పూరి వీర చారి పర్వతగిరిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, దామెర :** ఏనుమాముల మాజీ మార్కెట్ చైర్మన్, న్యాయవాది చింతం సదానందం తల్లి ఇటీవల స్వర్గస్థులయ్యారు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు మాజీ మార్కెట్ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, దామెర వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, పెద్దాపూర్ సొసైటీ చైర్మన్ బొల్లు రాజు, దమ్మన్నపేట మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి, మొగిలిచెర్ల మాజీ ఉప సర్పంచ్ శ్రీను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# బిర్లా ఓపెన్ మైండ్స్ లో హెల్త్ టాక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో సోమవారం మెడికవర్ హాస్పిటల్ వరంగల్ ఆధ్వర్యంలో హెల్త్ టాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.ప్రియాంక న్యూరాలజిస్ట్ విద్యార్థులకు స్ట్రెస్ మేనేజ్ మెంట్ పై అవగాహన కల్పించగా, డాక్టర్ అమతుల్ హఫ్సా గైనకాలజిస్ట్ బాలికలకు మేజర్ ఛాజెంజెస్, ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ విద్యార్థులు, యాజమాన్యం, మెడికవర్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్స్ హరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ ను సత్కరించిన వరంగల్ ఏసీపీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పోచమ్మ మైదాన్ సమీపంలోని శివ సాయి మందిరం అర్చకుడి హత్య కేసుకు సంబంధించిన సాక్షులను, సాక్ష్యాలను సమయస్ఫూర్తితో న్యాయస్థానంలో ప్రవేశపెట్టి అత్యంత కీలకమైన పాత్ర పోషించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ను నేడు వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ శాలువాతో సత్కరించి అభినందించారు. సామాన్య ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించే విధంగా ఈ కేసు దర్యాప్తు నిర్వహించి న్యాయస్థానం ఇచ్చిన ప్రతిష్టాత్మక తీర్పుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఏసీపీ నందిరాం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మట్టేవాడ సీఐ గోపి, మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నం, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



**వరంగల్ వాయిస్, శివనగర్ :** వరంగల్ రైల్వే స్టేషన్ వెనుక శివనగర్ వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి వారి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదమయే ఏడు గంటలకు పూర్ణాహుతి నిర్వహించి, అన్నబలి, స్వామివారికి అభిషేకం, అర్చన, నైవేద్యం, హారతి, మంత్రపుష్యం, అన్న ప్రసాద వితరణ గుండ్లపల్లి సరస్వతి వెంకటేశ్వర్ల దంపతులు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యుడు నన్నపునేని నరేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఆరోగ్యకరమైన దేహంతోనే హెల్ది మైండ్ సాధ్యం

▪ కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి

**వరంగల్ వాయిస్, కేయూ :** హెల్తీ బాడీ తోనే హెల్ది మైండ్ సాధ్యం అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ అర్యోగ కేంద్ర ఇంచార్జి ఆచార్య ఎన్. ప్రసాద్ అధ్యక్షతన, విశ్వవిద్యాలయ మహిళా అధ్యాపకుల సంఘం, హనుమకొండ వాసవి హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన "విమెన్ వేల్నేస్ అవేర్నెస్ ప్రోగ్రాం–హెల్త్ క్యాంపు"ను ప్రారంభిస్తూ విద్యార్థులు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. విమెన్ ఒక ఐడెంటిటీ అన్నారు. ఆరోగ్యకరమైన దేహంతోనే మంచి మైండ్ అన్నారు. మహిళలు తమ ఆరోగ్యానికి మొదటి స్థానం ఇవ్వాలన్నారు. విద్యార్థులు మంచి ఆరోగ్యకరమైన జీవనం, పౌష్టికాహారం, సానుకూల దృక్పథంపై దృష్టి సారించాలన్నారు. ముందస్తు అవగాహన, గుర్తింపుతో సమస్యను తొలి దశలోనే గుర్తించి చికిత్స ప్రారంభించవచ్చన్నారు. డాక్టర్ వాసవి, డాక్టర్ పద్మజను అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ ఒత్తిడితో మహిళా సతమతమవుతుందన్నారు. కుటుంబం, వృత్తిల మధ్య అసమతుల్యతతో ఆరోగ్యంపై శ్రద్ధ వహించట్లేదని వర్క్ లైఫ్ బాల్యన్స్ అవసరమని తెలిపారు. అనంతరం డాక్టర్ వాసవి మాట్లాడుతూ చిన్న చిన్న లైఫ్ స్టైల్ మార్పుల తో పెద్ద పెద్ద వాటిని నుంచి బయట పడవచ్చన్నారు. డైట్, యోగ, మెడిటేషన్, వ్యాయామంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. కాన్సర్ గురించి బయపడవలసిన అవసరం లేదన్నారు, తొలి దశలో గుర్తుంచి మందులతో బయట పడవచ్చన్నారు. డాక్టర్ పద్మజ, డాక్టర్ సి.జే. శ్రీలత, డాక్టర్ బి.దీపా జ్యోతి, మహిళా అధ్యాపకులు, మహిళా బోధనేతర ఉద్యోగులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.




# ప్రజల వినతులపై తక్షణమే స్పందించాలి



● బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ వాయిస్, బల్దియా :** ప్రజల వినతులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. సోమవారం విభాగాల వారీగా ఇంజనీరింగ్–16, హెల్త్ అండ్ సానిటేషన్–08, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)–11, టౌన్ ప్లానింగ్–32, మంచినీటి సరఫరా–07, హార్టికల్చర్–01 మొత్తం–75 వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, హెచ్ఓలు రమేష్, లక్ష్మారెడ్డి, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇంచార్జి సీపీ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

# ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్

ఆయనకు ప్రతిపక్ష హోదా ఎందుకు
ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేతులు కలిపిన బీఆర్ఎస్, బీజేపీ
టీపీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు చేతులు కలిపాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫాంహౌస్‌కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్‌లో కేసీఆర్ సేద తీరుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని అన్నారు. సోమవారం గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్–4 వద్ద టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్–బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి మద్దతిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు అయ్యారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఆక్షేపించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా వస్తోందని ఆరోపించారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్ – కవిత – హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని విమర్శలు చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు. మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# మా భూములను కాపాడండి

➲ సీపీకి ఫిర్యాదు చేసిన బీసీ కాలనీ పద్మశాలీలు
➲ స్పందించిన సీపీ ఉన్నతాధికారులకు ఆదేశం
➲ సమస్య పరిష్కారయ్యే వరకు అండగా నిలుస్తాం
➲ పద్మశాలి సంఘం నేత వడ్నాల నరేందర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వం మాకు ఇచ్చిన భూములను కొంతమంది కబ్జా చేసి మమ్మల్ని అరిగోస పెడుతున్నారని, మేము బతకడం కష్టంగా ఉంది మీరే న్యాయం చేసి మా భూములను కాపాడాలని వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝాకు సోమవారం కమలాపూర్ బీసీ కాలనీ పద్మశాలి కులస్తులు విన్నవించుకున్నారు. సీపీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఆయనను కలుసుకున్న బీసీ కాలనీ పద్మశాలి కులస్తులు తమకు చెందిన కొన్ని ప్లాట్లను ఎస్సీ కులానికి చెందిన కొందరు కబ్జా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇండ్ల నిర్మాణం చేపడుతుంటే అడ్డుకొని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కబ్జా చేసి లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి వెంటనే స్పందించిన సీపీ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్నాల నరేందర్ మాట్లాడుతూ ఇదే విషయమై గత వారం రోజుల క్రితం కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇవాళ సీపీ అంబర్ కిశోర్ ఝాను కలిసి ఫిర్యాదు చేశామన్నారు. కాలనీ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని ఆయన్ని కోరినట్లు తెలిపారు. సమస్యకు ఆఫీసర్ల నుంచి పరిష్కారం దొరకని యెడల ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని, కబ్జాదారులు ఇకనైనా ఆకబ్జాలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, పద్మశాలి కులస్తులు వావిలాల మురళి, వెంగళ బాలకృష్ణ, బీసీ కాలనీవాసులు పాల్గొన్నారు.



# నా భర్తతో పెళ్లి మాత్రమే అయింది ..

నటి సాక్షి అగర్వాల్ జనవరి 2, 2025న తన చిరకాల స్నేహితుడు నవనీత్‌ను వివాహం చేసుకున్నారు.వీరి వివాహం గోవాలో జరిగింది.పెళ్లి తర్వాత కూడా సాక్షి అగర్వాల్ సినిమాల్లో నటిస్తున్నారు.సాక్షి అగర్వాల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన వైవాహిక జీవితంపై షాకింగ్ కామెంట్స్ చేశారు.సినిమా షూటింగ్‌ల్లో బిజీగా ఉండటం వల్ల ఇంకా వైవాహిక జీవితం ప్రారంభించలేదని సాక్షి చెప్పుకొచ్చింది. పెళ్లి మాత్రమే అయిందని, సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉండటం వల్ల వైవాహిక జీవితానికి టైమ్ కేటాయించలేదని ఈ భామ తెలిపింది. అయితే వాలెంటైన్స్ డే కోసం తమిళనాడు అంతా ట్రిప్ ప్లాన్ చేసుకున్నామని,ఆ తర్వాత యూరప్‌లో హనీమూన్‌కి వెళ్లాలని అనుకుంటున్నామని సాక్షి అగర్వాల్ చెప్పుకొచ్చింది.



## అభిమానం వేరే.. వ్యక్తిగతం వేరు

విశ్వక్ సేన్ నటించిన 'లైలా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా వచ్చిన చిరంజీవి పుష్ప–2పై కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిపై చిరంజీవి మాట్లాడుతూ..అభిమానం వేరు, వ్యక్తిగతం వేరు. ఓ వ్యక్తి మన మనిషి కాదని, దూరం పెట్టడం సరి కాదని చిరంజీవి వ్యాఖ్యానించారు.ఇండస్ట్రీలో హీరోలంతా ఒకటే అని, ఇండస్ట్రీలో అందరూ ఒకటే అని మేసేజ్‌ని ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మన ఇమేజ్, ఫ్యాన్ బేస్ పెరగాలంటే మనం చేసే సినిమా ఇస్తుంది తప్ప.. మనల్ని మనం దూరం చేసుకోవడం కాదంటూ హీరోలకు హితవు పలికారాయన. అలాగే 'పుష్ప 2' సినిమా పెద్ద హిట్ అయ్యింది. దానికి నేను గర్విస్తానని. ఇండస్ట్రీలో ఒక సినిమా బాగా ఆడిరది అంటే ప్రతి ఒక్కరూ హర్షించాలని చిరంజీవి కోరారు.ఓ సినిమా హిట్ అయితే టే ఎంతో మంది కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని చిరంజీవి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం చిరంజీవి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

## జైల్‌లోనే హాయిగా నిద్రపోయా సల్మాన్‌ఖాన్

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన మేనల్లుడు అరాన్ ఖాన్ తో కలిసి దంబ్ బిర్యానీ ఓ పోడ్ కాస్ట్ లో సల్మాన్ ఖాన్ పాల్గొన్నారు. ఇందులో సల్మాన్ తన జైలు జీవితం, వ్యక్తిగత జీవితం, వృత్తి జీవితంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నేను సాధారణంగా రోజుకు 2 గంటలు నిద్రపోతా. ఎప్పుడో నెలకోసారి 7గంటలు నిద్రపోతా. షూటింగ్స్ టైమ్ లో ఐదు నిమిషాలు బ్రేక్ దొరికినా కుర్చీలోనే నిద్రపోతాను. సినిమా షూటింగ్స్ , ఖాళీగా ఉన్నప్పుడు చాలాసేపు నిద్రపోతా. జైలులో ఉన్నప్పుడు హాయిగా కావాల్సినంత సమయం నిద్రపోయా. జైలులో నాకు చేయడానికి పని లేదు. అందుకే నిద్రపోయోవాడ్ని " అని సల్మాన్ ఖాన్ చెప్పుకొచ్చారు. "చాలా మంది తాము అలసిపోయాం అని నిద్రపోతారు. కానీ మీరు ఎంత అలసిపోయినా ఎప్పుడూ నిద్రపోవద్దు. ఏదైనా పని చేయడం ప్రారంభించండి. అప్పుడు నిద్ర దానంతట అదే వస్తుంది." అని సల్మాన్ ఖాన్ వివరించారు.





## నిన్ను చూస్తే.. గర్వంగా ఉంది

తండేల్ మూవీ హిట్ కావడంపై అక్కినేని నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించారు. నాగ చైతన్యను చూస్తుంటే తండ్రిగా గర్వంగా ఉందని ఆయన ఆ పోస్టులో రాసుకొచ్చారు. తండేల్ సినిమా విజయం సాధించడంపై చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు.  సాయి పల్లవిని డామినేట్ చేసిన ఏకైక హీరో ఈ మేరకు ఆ పోస్టులో.. ఈ సినిమా కోసం నువ్వు సవాళ్లు ఎదుర్కోవడం, నటుడిగా పరిధులు దాటడం చూశాను. తండేల్ సినిమా మాత్రమే కాదు, నీ ప్యాషన్, కష్టానికి నిదర్శనం అని నాగ చైతన్యను మెచ్చుకున్నారు. అక్కినేని అభిమానులు అంతా కుటుంబ సభ్యుల్లాగా ఎప్పుడూ మా వెన్నంటే ఉన్నారని తెలిపారు. ఫ్యాన్స్ ప్రేమకు, సపోర్టుకు ధన్యవాదాలు అని చెప్పారు. అలానే సాయి పల్లవిపై కూడా ప్రశంసలు కురిపించారు. దేవిశ్రీ ప్రసాద్ నువ్వు రాకింగ్. రైజింగ్ స్టార్ డైరెక్టర్ చందూ మొండేటి, 'తండేల్' టీమ్‌కు, నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసుకు కృతజ్ఞతలు అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక ఈ సినిమాలో సాయి పల్లవి, నాగ చైతన్య ఇద్దరూ పోటీపడి మరీ నటించారని అంటున్నారు. సినిమా అంతా ఒక ఎత్తు అయితే, చివరి 20 నిమిషాల సినిమాను దర్శకుడు మరో లెవెల్‌కు తీసుకువెళ్లారని చెబుతున్నారు. క్లైమాక్స్‌లో నాగ చైతన్య నటన అందర్నీ కత్తిపడేసిందని కితాబు ఇస్తున్నారు. చందు మొండేటి డైరెక్షన్, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం నెక్స్ట్ లెవెల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## టైం వస్తేగానీ ఏదీ తెలియదు.. కరీనాకపూర్



తాజాగా నటి కరీనా ఇన్‌స్టా వేదికగా కపూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'జీవితంలో మనం అనుకునే సిద్ధాంతాలు, ఊహలు ఏవీ నిజాలు కావు. ఇతరుల కంటే మనమే గొప్ప తెలివైనవాళ్లం అనుకుంటాం. సందర్భం వచ్చినపుడు జీవితం మన మెడలు వంచి గుణపాఠాలు చెబుతుంది'' అని బాలీవుడ్ నటి కరీనా కపూర్ తన ఇన్‌స్టాగ్రాం స్టోరీలో హార్ట్ ఈమోజీతో పోస్టు చేశారు. తన భర్త సైఫ్‌అలీఖాన్‌పై ఇటీవల ఓ ఆగంతుకుడు కత్తితో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె పెట్టిన ఈ పోస్టులో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. ''ఈ పెళ్లిళ్లు, విడాకులు, ఆందోళనలు, పిల్లలు పుట్టడం, ఆత్మీయుల మరణాలు, పిల్లల పెంపకం.. ఇవన్నీ మనదాకా వస్తేనే పూర్తిగా అర్ధమవుతాయి. గత నెల 16న సైఫ్‌పై దాడి జరిగిన రోజు లైఫ్ అంటే ఏంటో తెలిసింది. మా కుటుంబానికి ఎంతో సవాలుతో కూడిన రోజు అది. ఏమి జరిగిందో ఇప్పటికీ మాకు పూర్తిగా అర్థం కావడం లేదు. ఈ కష్ట సమయంలో కనికరం లేని ఊహాగానాలు, కథనాలకు దూరంగా ఉండాలని మీడియాకు, ఫొటోగ్రాఫర్లకు మనవి చేస్తున్నా'' ఆమె వ్యాఖ్యానించారు.



# సేవకు ప్రతిరూపం పద్మశాలీలు

- పరపతి సంఘాలతో సరికొత్త బంధుత్వం
- కళాకారులను సన్మానించిన శ్రీ భక్త మార్కండేయ సేవా సంఘం
- అట్టహాసంగా మొదటి వార్షికోత్సవ వేడుకలు
- ముఖ్యఅతిథిగా హాజరైన గడ్డం కేశమూర్తి, వేముల నాగరాజు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సేవకు ప్రతిరూపం పద్మశాలి కులస్తులని సీనియర్ పాత్రికేయులు, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవ మూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. తమకున్న దాంట్లో ఎంతో కొంత ఇతరులకు సాయం అందించాలని వారు భావిస్తారన్నారు. ఆదివారం శ్రీ భక్త మార్కండేయ సేవా సంఘం మొదటి సర్వసభ్య సమావేశం న్యూ శాయంపేటలోని లయన్స్ క్లబ్ లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గడ్డం కేశవామూర్తి, వేముల నాగరాజు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మిమిక్రీ కళాకారుడు బొమ్మ శ్రీనివాస్, గాయకురాలు సన శ్రీ, పేదరికంలో పుట్టి కష్టపడి పని చేసుకుంటూ ఎంబీబీఎస్ సీటు సాధించిన సంధ్యతో పాటు నృత్య కళాకారుని గుండు వర్ణికను శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటో ప్రదానం చేశారు. మిమిక్రీ కళాకారుడు శ్రీనివాస్, గాయకురాలు సన శ్రీ పాడిన పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ముఖ్య అతిథులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గడ్డం కేశవామూర్తి, వేముల నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పద్మశాలి కులస్తులు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. పరపతి సంఘాల ఏర్పాటుతో సరికొత్త బంధుత్వాలు ఏర్పడతాయన్నారు. కుల, బంధుత్వం మరింత బలంగా మారుతుందని తెలిపారు. పద్మశాలి కులస్తులు పరపతి సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాజకీయంగా రాణించేలా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్త మార్కండేయ సేవా సంఘం అధ్యక్షులు వైద్యం రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి గైని సత్యనారాయణ, అఖిల భారత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆనందం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వైద్యం గౌతం, మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, వెంగళ వేణుగోపాల్, భావన ఋషి, వల్బుదాసు శ్యాంసుందర్, దేవసాని సదానందం, పాము శ్రీనివాస్, బండ వివేకానందం, మిట్టపల్లి కిరణ్, సీహెచ్ శ్రీనివాస్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.



# మాయమైపోతున్నడమ్మా..

**'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడూ.. మచ్చుకైనా కానరాడు మానవత్వమున్నవాడూ'.. అన్న పాట అక్షరాలా నిజమనిపిస్తోంది.**

మొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త జనార్దన్ రావు సొంత మనమడి చేతిలో 73 కత్తిపోట్లతో దారుణంగా హత్యకు గురికావడం, కట్టుకున్న ఇల్లాలిని కర్కశంగా చంపటమే గాక ముక్కలు ముక్కలుగా కోసి కుక్కర్ లో ఉడకబెట్టడం, ప్రేమించడం లేదని అమ్మాయిల పీకలు కోయడం, ఆస్తితగాదాలలో తోడబుట్టిన వారిని నరికి చంపటం, నడిరోడ్డుపై కత్తితో పొడిచి హత్య చేస్తున్నా కనీసం అడ్డుకోవటం మాని ఆ దృశ్యాలను సెల్ ఫోన్లలో చిత్రీకరించడం లాంటివి మనుషుల కఠిన మనస్తత్వానికి నిదర్శనం నిలుస్తున్నాయి.

హత్య చేసే సమయంలో అడ్డుకోవాడానికి ఎవరూ సాహసించడం లేదంటే పరిస్థితి ఎంత దిగజారి పోయింది. దాడి జరుగుతున్న సమయంలో ఒక రాయి అయినా, కర్ర అయినా లేదా కనీసం రోడ్డు మీద ఉన్న మట్టి వాడి కళ్ళలో కొడితే ఆ తీవ్రత కొంతైనా తగ్గుతుందేమో ఆలోచించాలి. నేడు వస్తున్న సినిమాలలో చూపిస్తున్న దారుణ దృశ్యాలు, టీవీలు ఇంటర్నెట్ లలో వస్తున్న సీరియల్స్ ప్రభావంతో మనిషి ఏ మాత్రం కనికరం లేక వాడిగా మారిపోతున్నాడు. మనకెందుకులే అనుకొని చోద్యం చూస్తున్నారు. మనిషి మనసు రాయిలా తయారవుతోంది.

ప్రేమ, కరుణ లేని వారిగా మారుతున్నారనడానికి నేడు సమాజంలో జరుగుతున్న ఈ సంఘటనలే నిదర్శనం. ఈ ధోరణి మారాలి. కనీసం అయ్యో పాపం అనే నాధుడే లేక పోతే మనకూ జంతువులకు ఏం తేడా ఉంటుంది. ఈ సమాజం ఏమవుతుందో, మరెన్ని ఇలాంటి దారుణ ఘటనలు చూడాలో అన్న భయం ప్రతి ఒక్కరిలో కలుగుతుంది. ఈ విషయంలో అందరం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



**-నిమ్మల శ్రీనివాస్**
**సామాజికవేత్త**



# తాడిచెర్లలో క్షుద్ర పూజలు

- భయభ్రాంతులకు గురవుతున్న స్థానికులు

భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం తాడిచెర్లలో క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. పెద్దమ్మ గుడినుంచి తోళ్లపాయ, బీసీ కాలనీకి వెళ్ళే మూడు దారుల (సుంకరి లస్మయ్య మామిడి తోట) సమీపంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు నిర్వహించడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఘటన స్థలంలో నిమ్మకాయలు, పసుపు, కుంకుమతో పాటు గొర్రె పిల్లను బలిచ్చిన ఆనవాళ్లు ఉండటంతో మండల ప్రజలు ఒక్క సారిగా ఉలిక్కి పడ్డారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి మూడు బాటలు ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం ద్వారా ఇలాంటి వాటిని కొంతైనా అరికట్టవచ్చంటున్నారు.

**- వరంగల్ వాయిస్, మల్హార్**

# నాణ్యతతో నిర్మించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇందిరమ్మ మోడల్ హౌస్ ను నిబంధనల మేరకు నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌజ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, మెటీరియల్ ఏమి వాడుతున్నారు, క్యూరింగ్ ఏవిధంగా చేస్తున్నారు, ఏ బ్రిక్స్ వాడుతున్నారు తదితర వివరాలను హౌసింగ్ అధికారి రాజేందర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఉపయోగించే సిమెంట్ ఇటుకల తయారీని మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంఈఓ రాంధన్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ధర్మసాగర్ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్, సాంఘిక సంక్షేమ హాస్టల్ ను సందర్శించారు. దేవాదుల క్వార్టర్స్ నిరుపయోగంగా ఉండడంతో వాటిని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ ఈడీ బాలరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో మౌలిక వసతులు..

కేజీబీవీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం పరిధిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పాఠశాల మైదానం, వంటగది, స్టోర్ రూమ్, మెడికల్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. వివిధ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలలో ఉన్న సదుపాయాలు, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినులతో సిలబస్ పూర్తయిందా, ఎలా చదువుతున్నారని కలెక్టర్ ఆరా తీశారు.కలెక్టర్ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ పవిత్ర, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంఈఓ రాందన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి మాధవి, కోఆర్డినేటర్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com